# అక్షర దర్బార్

వెల ₹5

www.aksharadarbar.com

voice of the people

శనివారం 15, ఫిబ్రవరి 2025 | సంపుటి :02 | సంచిక :08 | పేజీలు :05


## సీఎంఆర్‌లో పీడీఎస్ రైస్!



- టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీల్లో మరోసారి వెల్లడి
- సీఎంఆర్ నిల్వల్లో పీడీఎస్ రైస్ ఉన్నట్లు గుర్తింపు
- నర్సంపేటలోని సివిల్ సప్లై గోడౌన్‌లో వెలుగు చూసిన వైనం
- తిరుమల రైస్ మిల్లు యజమాని డెలివరీ చేసినట్లుగా నిర్ధరణ
- పౌరసరఫరాల సంస్థ అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు

04

## ఇసుక క్వారీల్లో అటెన్షన్!

- వరుస తనిఖీలతో కాంట్రాక్టర్ల బెంబేలు
- ఇసుక అక్రమ రవాణాకు చెక్
- అక్రమాలపై సర్కారు స్పెషల్ ఫోకస్
- టీజీఎండీసీ పీవోపై బదిలీ వేటు
- ఫలిస్తున్న 'అక్షరదర్బార్' కథనాలు

05



## కరప్షన్ కలెక్షన్!



- ఏసీబీ అధికారుల పేరుతో ఫోన్ కాల్స్
- రైడ్స్ జరిగిన ప్రాంతాల్లోని ఉద్యోగులే టార్గెట్
- ప్రధానంగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ పైనే గురి
- అవినీతి ఆరోపణలు ఉన్నాయంటూ బెదిరింపులు
- అరెస్ట్ తప్పదంటూ భారీగా నగదు డిమాండ్
- భయంతో ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేస్తున్న ఆఫీసర్లు
- కేటుగాళ్ల వలలో మొన్న డీటీ, నేడు తహసీల్దార్..
- ఒకరు రూ. 80 వేలు, మరొకరు రూ.3.30 లక్షలు సమర్పయామి
- దోపిడీకి గురైనా పోలీసులకు ఫిర్యాదు చేయనివాళ్లు కొందరు ?
- చర్చనీయాంశం అవుతున్న అధికారుల తీరు

### సైబర్ నేరగాళ్ల కొత్త తరహా దోపిడీ

ఏసీబీ అధికారులు దూకుడు మరింత పెంచారు. అక్రమ సంపాదన కలిగిన అధికారుల ఇళ్లపై దాడులు చేయడంతోపాటు లంచాలకు కక్కుర్తి పడుతున్న ప్రభుత్వ ఉద్యోగులపై ఉక్కుపాదం మోపుతున్నారు. వలపన్ని అక్రమార్కులను కటకటాలకు పంపుతున్నారు. ఇదే అదునుగా సైబర్ నేరగాళ్లు కొత్త తరహా దోపిడీకి తెరలేపారు. ఏసీబీ అధికారుల పేరుతో కొంతమంది ప్రభుత్వ అధికారులను సెలెక్ట్ చేసుకుని మరీ వారిని దోచేస్తున్నారు. మొన్న వరంగల్ జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్‌తో సహా నలుగురు అధికారులకు ఫోన్ చేసి బెదిరించిన కేటుగాళ్లు.. వారిలో డీటీ నుంచి రూ. 80 వేలు ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. ఇవాళ సైబర్ నేరగాళ్లు ఏకంగా తహసీల్దార్‌కే కుచ్చుటోపీ పెట్టారు. యాదాద్రి జిల్లా రాజపేట తహసీల్దార్ దామోదర్ కేటుగాళ్లకు వలకు చిక్కి రూ. 3.30 లక్షలు సమర్పించుకున్నారు. అయితే.. సైబర్ నేరగాళ్లు ఏసీబీ పేరు చెప్పగానే డిప్యూటీ తహసీల్దార్ రూ. 80 వేలు, తహసీల్దార్ ఏకంగా రూ. 3.30 లక్షలు ఇవ్వడం వెనక ఆంతర్యం ఏంటన్న చర్చ సాగుతోంది. ఏసీబీ తన జోలికి ఎందుకు వస్తుందని అనుమానించకుండా వెంటనే అమౌంట్ పంపించిన తీరు సర్వత్ర చర్చనీయాంశం అవుతోంది. ఉన్నతస్థాయి అధికారులే ఇలా సైబర్ క్రిమినల్స్ ట్రాప్‌లో పడితే సామాన్యుల పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

02

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

## మొన్న నిఖేష్ నేడు సతీష్

### అక్రమాస్తులు వందల కోట్లుపైనే !



- కళ్లు చెదిరే రీతిలో ఏడీఈ, ఏఈఈ అక్రమ సంపాదన
- లంచగొండి అధికారుల నివాసాల్లో గుట్టలుగా నోట్ల కట్టలు !
- వ్యవసాయ భూములు, ప్లాట్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు..
- ఏసీబీ వలకు చిక్కుతున్న అవినీతి తిమింగళాలు
- చర్చనీయమవుతున్న ఇంజినీర్ల అక్రమార్జన !
- కలకలంరేపుతున్న ఏసీబీ దాడులు

02

## నో గ్యాప్



- విపక్షాల ప్రచారానికి ఫుల్‌స్టాప్
- రాహుల్‌గాంధీతో రేవంత్‌రెడ్డి భేటీ
- సుమారు గంటసేపు ఇరువురి సమావేశం
- కుల గణన, ఎస్సీ వర్గీకరణపై ప్రధానంగా చర్చ !
- త్వరలోనే రాష్ట్రంలో రెండు బహిరంగ సభలు
- హాట్ టాపిక్‌గా మారిన ముఖ్యమంత్రి ఢిల్లీ టూర్

03

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గ్యాప్ ఏర్పడిందనే ప్రచారానికి వీరిద్దరి భేటీతో ఫుల్‌స్టాప్ పడింది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత చాలా సందర్భాల్లో రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటించారు. అక్కడ కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతోపాటు జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తోనూ సమావేశమై చర్చిస్తున్నారు. కానీ రాహుల్ గాంధీతో ఇటీవల మాత్రం భేటీ కాలేకపోయారు. దీంతో రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీకి మధ్య దూరం పెరిగిందని విపక్షాలు ప్రచారం మొదలుపెట్టాయి. తనకు రాహుల్‌కు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని స్వయంగా రేవంత్ రెడ్డి స్పష్టం చేసినప్పటికీ విమర్శలు ఆగడం లేదు. ఈనేపథ్యంలోనే ఇవాళ ఇరువురు నేతలు భేటీ కావడంతో గ్యాప్ ప్రచారాలకు బ్రేక్ పడినట్లయింది. సుమారు గంటపాటు ఇద్దరు సమావేశమవడం రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

శనివారం
15.02.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

## సేవాలాల్ అడుగు జాడల్లో నడవాలి

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, నెక్కొండ : గిరిజనుల హక్కుల కోసం వారి అభివృద్ధికి అహర్నిశలు పాటుపడిన సద్గురు సంత్ సేవాలాల్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం నెక్కొండ మండలం ఉమ్మడి గోట్లకొండ తండా అజ్మీర మంగ్య నాయక్ తండాలో సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మూడు శ్రీను వైస్ ప్రెసిడెంట్ బాణోత్ రమేష్ గుగులోత్ గణేశ్ ఏర్పాటు చేసిన సంత్ సేవలాలు జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి హాజరై సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి లంబాడీల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ దుడిమెట్ల కొమురయ్య కూనూసూత్ నైజాం ఆవుల శ్రీనివాస్ ఎన్ఎస్ యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ పార్వతి శంకర్ ఎంపీటీసీ సరోజ శంకర్ గణేశ్ అజ్మీరా మాంగ్య తండ అధ్యక్షులు శివలాల్ పాల్గొన్నారు.

# కరప్షన్ కలెక్షన్ !

- సైబర్ నేరగాళ్ల కొత్త తరహా దోపిడీ
- ఏసీబీ అధికారుల పేరుతో ఫోన్ కాల్స్
- రైడ్స్ జరిగిన ప్రాంతాల్లోని ఉద్యోగులే టార్గెట్
- ప్రధానంగా రెవెన్యూ డిపార్ట్ మెంట్ పైనే గురి
- అవినీతి ఆరోపణలు ఉన్నాయంటూ బెదిరింపులు
- అరెస్ట్ తప్పదంటూ భారీగా నగదు డిమాండ్
- భయంతో ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్ఫర్ చేస్తున్న ఆఫీసర్లు
- కేటుగాళ్ల వలలో మొన్న డీటీ, నేడు తహసీల్దార్..
- ఒకరు రూ. 80 వేలు, మరొకరు రూ.3.30 లక్షలు సమర్పయామి
- దోపిడీకి గురైనా పోలీసులకు ఫిర్యాదు చేయనివాళ్లు కొందరు ?
- చర్చనీయాంశం అవుతున్న అధికారుల తీరు




అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ఏసీబీ అధికారులు దూకుడు మరింత పెంచారు. అక్రమ సంపాదన కలిగిన అధికారుల ఇళ్లపై దాడులు చేయడంతోపాటు లంచాలకు కక్కుర్తి పడుతున్న ప్రభుత్వ ఉద్యోగులపై ఉక్కుపాదం మోపుతున్నారు. వలపన్ని అక్రమార్కులను కటకటాలకు పంపుతున్నారు. ఇదే అదునుగా సైబర్ నేరగాళ్లు కొత్త తరహా దోపిడీకి తెరలేపారు. ఏసీబీ అధికారుల పేరుతో కొంతమంది ప్రభుత్వ అధికారులను సెలెక్ట్ చేసుకుని మరీ వారిని దోచేస్తున్నారు. మొన్న వరంగల్ జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్‌తో సహా నలుగురు అధికారులకు ఫోన్ చేసి బెదిరించిన కేటుగాళ్లు.. వారిలో డీటీ నుంచి రూ. 80 వేలు ఆన్‌లైన్ ట్రాన్స్ఫర్ చేయించుకున్నారు. ఇవాళ సైబర్ నేరగాళ్లు ఏకంగా తహసీల్దార్‌కే కుచ్చుటోపీ పెట్టారు. యాదాద్రి జిల్లా రాజపేట తహసీల్దార్ దామోదర్ కేటుగాళ్లకు వలకు చిక్కి రూ. 3.30 లక్షలు సమర్పించుకున్నారు. అయితే.. సైబర్ నేరగాళ్లు ఏసీబీ పేరు చెప్పగానే డిప్యూటీ తహసీల్దార్ రూ. 80 వేలు, తహసీల్దార్ ఏకంగా రూ. 3.30 లక్షలు ఇవ్వడం వెనక ఆంతర్యం ఏంటన్న చర్చ సాగుతోంది. ఏసీబీ తన జోలికి ఎందుకు వస్తుందని అనుమానించకుండా వెంటనే అమౌంట్ పంపించిన తీరు సర్వత్ర చర్చనీయాంశం అవుతోంది. ఉన్నతస్థాయి అధికారులే ఇలా సైబర్ క్రిమినల్స్ ట్రాప్‌లో పడితే సామాన్యుల పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### మొన్న డీటీ..


నాలుగు రోజుల క్రితం వరంగల్ జిల్లా సంగెం మండల పంచాయతీరాజ్ శాఖ ఏఈ రమేష్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. అతడి ఇళ్ళు, కార్యాలయాల్లో అవినీతిశాఖ అధికారులు సోదాలు నిర్వహించి లెక్కకు మించిన ఆస్తులను గుర్తించారు. చివరికి ఏఈని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఇదే రైట్ టైమ్‌గా భావించిన సైబర్ నేరగాళ్లు సంగెం మండల కేంద్రంలో కొందరు ప్రభుత్వ అధికారులను టార్గెట్ చేశారు. నేరుగా వాళ్లకు ఫోన్ చేసి దర్జాగా దోపిడీ చేసేందుకు ప్లాన్ వేశారు. ఈ క్రమంలోనే మొదట సంగెం ఎంపీడీవో, ఎంపీఓకు ఫోన్ చేసి, ఏసీబీ డీఎస్పీని మాట్లాడుతున్నానని నమ్మబలికారు. మీపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని, కేసుల నుంచి తప్పించాలంటే రెండు లక్షల రూపాయల వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ వారు లైట్ తీసుకోవడంతో తదుపరి కాల్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వెళ్ళింది. డీటీ శ్రీనివాస్‌కు ఫోన్ చేసిన కేటుగాడు.. నీపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని...తెల్లవారితే మీపై దాడులు చేయబోతున్నామని వణికిపోయేలా చేశాడు. రెండు లక్షల రూపాయలు ఇస్తే వదిలేస్తామని, లేదంటే అరెస్ట్ తప్పదని హెచ్చరించాడు. దీంతో ఉలిక్కిపడ్డ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ ఎనభై వేల రూపాయలు ఫోన్ పే ద్వారా ట్రాన్స్ఫర్ చేశాడు. కొద్దిసేపటి తర్వాత తను మోసపోయానని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 96637-55640 నెంబర్ నుండి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి మనీ ట్రాన్స్ఫర్ చేయించుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

### తహసీల్దార్ కు కుచ్చుటోపి..

యాదాద్రి జిల్లా రాజాపేట తహసీల్దార్‌కు ఓ సైబర్ నేరగాడు కుచ్చుటోపీ పెట్టాడు. ఏసీబీ అధికారిని అంటూ తహసీల్దార్ దామోదర్‌కు ఫోన్ చేశాడు. అవినీతికి పాల్పడుతున్నావని డబ్బులు డిమాండ్ చేశాడు. నగదు ఇవ్వకుంటే అరెస్ట్ తప్పదని దుండగుడు భయపెట్టాడు. ఉమ్మడి జిల్లాలో వరుసగా ఏసీబీ దాడులు జరుగుతుండటంతో బెదిరిపోయిన తహసీల్దార్ ఆన్‌లైన్‌లో రూ.3.30 లక్షలు పంపాడు. ఆ తర్వాత తాను మోసపోయానని ఆలస్యంగా గ్రహించి సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో దామోదర్ ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు. మరోవైపు పోలీసులు, ఏసీబీ అధికారులు కూడా ఇలాంటి ఫేక్ కాల్స్ నమ్మవద్దని సూచిస్తున్నారు. అలాగే టోల్ ఫ్రీ 1930 నెంబర్ కు ఫోన్ చేయాలని సూచిస్తున్నారు. ఏసీబీ అధికారులు ఎవరూ ప్రభుత్వ అధికారులకు నేరుగా ఫోన్ చేసి మాట్లాడరని, ఎవరైనా అలాంటి కాల్స్ చేసి వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు.

# మొన్న నిఖేష్ నేడు సతీష్

- అక్రమాస్తులు వందల కోట్లుపైనే !
- కళ్లు చెదిరే రీతిలో ఏడీఈ, ఏఈఈ అక్రమ సంపాదన
- లంచగొండి అధికారుల నివాసాల్లో గుట్టలుగా నోట్ల కట్టలు !
- వ్యవసాయ భూములు, ప్లాట్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు..
- ఏసీబీ వలకు చిక్కుతున్న అవినీతి తిమింగళాలు
- చర్చనీయమవుతున్న ఇంజినీర్ల అక్రమార్జన !
- కలకలంరేపుతున్న ఏసీబీ దాడులు




అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు కోసం లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కిన గచ్చిబౌలి ఏడీఈ సతీష్ అనేక అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. శుక్రవారం తన కార్యాలయంలో కాంట్రాక్టర్ వద్ద నుంచి రూ, 25వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. దీంతో ఆయన్ను అదుపులోకి తీసుకొని అధికారుల బృందం విచారణ చేపట్టింది. ఏడీఈ సతీష్ కార్యాలయంతోపాటు మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని నివాసం, స్నేహితుల ఇళ్లల్లోనూ తనిఖీలు నిర్వహించారు. ఈక్రమంలోనే సతీష్ ఆదాయానికి మించి అక్రమస్తులు కూడ పెట్టినట్లు ఏసీబీ గుర్తించింది. సుమారు రూ. 100 కోట్ల వరకు అక్రమ ఆస్తులు ఉన్నాయని, నగరంలోని పలుచోట్ల కమర్షియల్ కాంప్లెక్స్ లు ఉన్నాయని, వాటి ద్వారా నెలకు లక్షల్లో ఆదాయం వస్తుందని గుర్తించినట్లు సమాచారం. గతంలో చర్లపల్లి ఏడీగా పనిచేసిన సతీష్ పెద్దఎత్తున పైరవీలు చేసుకొని ఆరు నెలల క్రితమే గచ్చిబౌలి ఏడీఈగా వచ్చినట్లు సమాచారం. ఇదిలా ఉంటే గత డిసెంబర్‌లో రంగారెడ్డి జిల్లా నీటి పారుదల శాఖ ఏఈఈ నిఖేష్ కుమార్ ను ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్న కేసులో ఏసీబీ అరెస్ట్‌చేసింది. ఈ ఆఫీసర్ కూడా రూ. 100 కోట్లకుపైనే అక్రమాస్తులు కూడబెట్టినట్లు అధికారులు గుర్తించడం గమనార్హం. రాష్ట్రంలో ఇటీవల వరుసగా జరుగుతున్న ఏసీబీ దాడులు కలకలంరేపుతుండగా, లంచగొండి ఆఫీసర్ల అక్రమాస్తులు వందల కోట్లల్లో బయటపడుతుండటం హాట్‌టాపిక్ అవుతోంది.

### దాదాపు రూ.170 కోట్లు ..

రంగారెడ్డి జిల్లా నీటి పారుదలశాఖ ఏఈఈ నిఖేష్ కుమార్‌ను అక్రమాస్తుల కేసులో ఏసీబీ గత డిసెంబర్ 1న అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కళ్లు చెదిరే రీతిలో అక్రమ సంపాదన ఉన్నట్లు అవినీతి నిరోధక శాఖ గుర్తించింది. సుమారు రూ. 100 కోట్లకుపైగా అవినీతి సొమ్ము కూడబెట్టినట్లు తేల్చారు. నిందితుడికి సంబంధించిన 6 ప్లాట్లు, ఆరు ఎకరాల వ్యవసాయ భూమి, 2 వాణిజ్య సముదాయ భవనాలను గుర్తించారు. ప్రభుత్వం విలువ ప్రకారమే వాటి విలువ రూ.17.73 కోట్లు అని తేల్చారు. బహిరంగ మార్కెట్ విలువలో దాదాపు రూ.170 కోట్లు దాటొచ్చని అధికారులు అంచనా వేశారు.

### డీటీసీ అక్రమాస్తులు రూ. 50 కోట్ల పైనే !

ఉమ్మడి వరంగల్ జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్ ఇళ్లల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గత శుక్రవారం సోదాలు నిర్వహించి ఆదాయానికి మించిన ఆస్తులున్నాయని గుర్తించి అరెస్టు చేశారు. హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాలలోని బంధువుల ఇళ్లల్లో ఏకకాలంలో తనిఖీలు చేశారు. ఆదాయ పత్రాలు, దస్తావేజులు, స్థిర, చరాస్తులకు సంబంధించి విలువైన పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రూ.4.04 కోట్ల అక్రమాస్తులు గుర్తించగా.. బహిరంగ మార్కెట్లో వీటి విలువ సుమారు 50 కోట్లు ఉంటుందని అంచనా. ఇందులో ఐదు వేర్వేరు ప్రాంతాల్లో 15 ఎకరాల వ్యవసాయ భూమితోపాటు 16 ఓపెన్ ప్లాట్లు ఉన్నాయి.



# గుండ్ల సింగారం రజక సంఘం కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా పున్నం జగన్ నియామకం

అక్షర దర్బార్, పరకాల: గుండ్ల సింగారం రజక సంఘ కమిటీని శనివారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పున్నం జగన్, ఉపాధ్యక్షులు పొన్న నగేష్, ప్రధాన కార్యదర్శి పైండ్ల ప్రసాద్, కార్యదర్శి ఉప్పుల రామచంద్రయ్య, క్యాషియర్ వైనాల తరుణ్, సహాయ క్యాషియర్ భిక్షపతిని ఎన్నుకున్నారు.

# అదనపు రుసుము తీసుకుంటే చర్యలే

## భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: మీసేవ కేంద్రాల్లో కుల, ఆదాయ, నివాసం, కల్యాణ లక్ష్మి, రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే వారి నుండి ప్రభుత్వం నిర్దేశించిన రుసుము కంటే అదనంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# నిద్రావస్థలో నిఘా నేత్రం



- అమ్మాపురంలో నిరుపయోగంగా సీసీ కెమెరాలు
- మరమ్మత్తులకు నోచుకోని వైనం
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- పర్యవేక్షణ లేక పెరుగుతున్న నేరాలు
- వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తుల వినతి

అక్షర దర్బార్,తొర్రూరు : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పని చేస్తుందని పోలీస్ అధికారులు తెలిపారు. వేల రూపాయలు ఖర్చు చేసి తొర్రూరు డివిజన్ లోని పలు గ్రామాలలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ వాటి నిర్వహణపై పర్యవేక్షణ లేకపోవడంతో వెలవెలబో తున్నాయి. తొర్రూరు మండలంలోని పలు గ్రామాలలో సీసీ కెమెరాలు ఎంతో డబ్బు ఖర్చు చేసి ఏర్పాటు చేశారు. ప్రస్తుతం డివిజన్ కేంద్రంలో కానీ, గ్రామాల్లో కానీ కొన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పని చేయడం లేదు. నేరాల నియంత్రణ కోసం పోలీస్ శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిర్వహణ లేమితో నిద్రపోతున్నాయి. రోడ్డు ప్రమాదాలు, ఆయా ప్రాంతాల్లో దొంగతనాలు జరిగినప్పుడు ముఖ్యపాత్ర పోషించే సీసీ కెమెరాలు పని చేయకపోవ డంతో తొర్రూరు మున్సిపాలిటీ, పలు గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణాతో పాటు మద్యం, గంజాయి సేవించి ఆకతాయిలు వీరంగం సృష్టిస్తున్నారు. గతంలో అమ్మాపురం గ్రామంలో గూడెల్లి సైదులు ఇంట్లో దాచిన



రూ.20 వేలు దొంగలు ఎత్తుకెళ్ళడంతో పాటు అదే గ్రామానికి చెందిన మద్దెల బాబుకు చెందిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. అమ్మాపురం, మాటేడు గ్రామాల్లో దేవుడి గుడిలో విగ్ర హాలను దొంగలు ఎత్తుకెళ్లిన ఘటనలు చోటు చేసుకు న్నాయి. సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల కొన్ని గ్రామాల్లో సిగరెట్లు కొని గంజాయిని ఆ ప్రాంతంలో సేవిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు బాధ్యులైన వారిని, దొంగతనాలకు పాల్పడిన దొంగలను గుర్తించడం పోలీసులకు కష్టతరంగా మారింది. తొర్రూరు మండలంతో పాటు కొన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేసినా కూడా కొన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పని చేయకపోవడం వలన దొంగతనాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు, గొడవలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా పోలీసులు కొంతవరకు నియంత్రించగలిగారు. కానీ గ్రామాల్లో సీసీ కెమెరాలు అలంకారప్రాయంగా మాత్రమే కనిపిస్తున్నాయని అమ్మాపురంతో పాటు పలు గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. సంబంధిత అధి కారులు తక్షణమే స్పందించి నేర నియంత్రణ ముఖ్యపాత్ర పోషిస్తున్న సీసీ కెమెరాలకు మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

## మరమ్మత్తుకు నోచుకోని సీసీ కెమెరాలు

### లింగాల మురళి గౌడ్, అమ్మాపురం గ్రామస్తుడు



గ్రామంలో సీసీ కెమెరాలు నిరుపయోగంగా మారాయి. లక్షలు వెచ్చించి సీసీ కెమెరా లను ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం అవి వినియోగంలో లేవు. గ్రామంలో ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిందితులను గుర్తించడం కష్ట తరంగా మారింది. ఇప్పటి కైనా అధికారులు స్పందించి సీసీ కెమెరాలు వినియోగం లోకి తీసుకురావాలని కోరారు.

# నో గ్యాప్!

- విపక్షాల ప్రచారానికి ఫుల్ స్టాప్
- రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ
- సుమారు గంటసేపు ఇరువురి సమావేశం
- కుల గణన, ఎస్సీ వర్గీకరణపై ప్రధానంగా చర్చ
- త్వరలోనే రాష్ట్రంలో రెండు బహిరంగ సభలు
- ఓ సభకు రావాలని రాహుల్ కు సీఎం ఆహ్వానం
- తెలంగాణ కు కొత్త ఇన్చార్జి నేపథ్యంలో మీటింగుకు ప్రాధాన్యం
- హాట్ టాపిక్ గా మారిన ముఖ్యమంత్రి ఢిల్లీ టూర్



అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గ్యాప్ ఏర్పడిందనే ప్రచారానికి వీరిద్దరి భేటీతో ఫుల్స్టాప్ పడింది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత చాలా సందర్భాల్లో రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటించారు. అక్కడ కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు జనరల్ సెక్రటరీ కేసీ వేణుగో పాల్తోనూ సమావేశమై చర్చిస్తున్నారు. కానీ రాహుల్ గాంధీతో ఇటీవల మాత్రం భేటీ కాలేకపోయారు. దీంతో రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీకి మధ్య దూరం పెరిగిందని విపక్షాలు ప్రచారం మొదలుపెట్టాయి. తనకు రాహుల్కు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని స్వయంగా రేవంత్ రెడ్డి స్పష్టం చేసినప్పటికీ విమర్శలు ఆగడం లేదు. ఈనేపథ్యంలోనే ఇవాళ ఇరువురు నేతలు భేటీ కావడంతో గ్యాప్ ప్రచారాలకు బ్రేక్ పడినట్ల యింది. సుమారు గంటపాటు ఇద్దరు సమావేశమవడం రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే రాహుల్గాంధీ టీంలో కీలకంగా ఉన్న మీనాక్షినటరాజన్ను తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జిగా నిన్న అధిష్టానం నియమించింది. మరుసటి రోజే రాహు ల్గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కావడంతో మరింత ప్రాధాన్యత ఏర్పడింది.

## రేవంత్ హాట్ కామెంట్స్..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. ఇవాళ ఉదయం హస్తిన వెళ్లిన రేవంత్ రెడ్డి మధ్యాహ్నం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీతో సమావేశమ య్యారు. ఢిల్లీలోని టెన్ జన్పథ్లో ఈ భేటీ జరిగింది. తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలు, పీసీసీ కార్యవర్గ కూర్పుపై చర్చలు జరిపినట్లు సమాచారం. భేటీ తరువాత సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కుల గణన దేశానికే రోల్ మోడల్ అన్నారు. కుల గణన ద్వారా ప్రజాసంక్షేమానికి బాటలు వేస్తున్నామన్నారు. కుల గణన, ఎస్సీ వర్గీకరణలో రాజకీయ జోక్యంలేదన్నారు. బడ్జెట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెడతామన్నారు. మోదీ పుట్టుకతో బీసీ కాదని అన్నానని, బండి సంజయ్, కిషన్రెడ్డి తన వ్యాఖ్యలను వక్రీకరించారన్నారు. ప్రధానికి చిత్తశుద్ది ఉంటే జనగణనతోపాటు కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశం కోర్టు చూసుకుంటుందని, మంత్రివర్గ విస్తరణపై రాహుల్తో చర్చించలేదని సీఎం స్పష్టం చేశారు. కాగా.. ఎస్సీ వర్గీకరణ, కుల గణనపై రాష్ట్రంలో రెండు చోట్ల భారీ బహిరంగ సభలకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తుండగా.. ఇందులో ఒక సభకు రాహుల్ను రేవంత్ ఆహ్వానించినట్లు సమాచారం.



మొక్కను నాటి నీరు పోస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

# ప్రతి ఒక్కరూ 3 మొక్కలు నాటాలి

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు కానుకగా ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు ఈ నెల17న తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా నిర్వ హిస్తున్న గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ తన మేథో పుత్రిక హరితహారం ద్వారా తెలంగాణ భూతల్లికి ఆకుపచ్చని చీర చుట్టారని అన్నారు కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కటకం జనార్దన్, గండ్ర హరీష్ రెడ్డి, కటుకోజ్వల రాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పార్టీ కార్యాలయంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో వెంకటరమణారెడ్డి పాల్గొని మహారాజ్ చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

శనివారం
15.02.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

# కులగణన దేశానికి ఆదర్శం

- సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి
- అత్యధికంగా సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలు గెలవాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షరదర్బార్, భూపాలపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన దేశానికే ఆదర్శమని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం కులగణన పూర్తి చేసిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం చిట్యాల, టేకుమట్ల మండల కేంద్రాల్లో పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కోటగిరి సతీష్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులగణనతోపాటు ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేసిన నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. నాయకులు పాత, కొత్త అనే అభిప్రాయం లేకుండా సమన్వయంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు గెలిపించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకోవాలని సూచించారు. గ్రామాల్లోని కమిటీలు, మండల కమిటీలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం టేకుమట్ల మండలం కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ లో పీడీఎస్ రైస్!

- టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీల్లో మరోసారి వెల్లడి
- సీఎంఆర్ నిల్వల్లో పీడీఎస్ రైస్ ఉన్నట్లు గుర్తింపు
- నర్సంపేటలోని సివిల్ సప్లయ్ గోడౌన్ లో వెలుగు చూసిన వైనం
- తిరుమల రైస్ మిల్లు యజమాని డెలివరీ చేసినట్లుగా నిర్ధరణ
- పౌరసరఫరాల సంస్థ అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు

అక్షరదర్బార్, వరంగల్ : రైస్ మిల్లర్లు కొందరు పీడీఎస్ రైస్ ను రీసైక్లింగ్ చేసి సీఎంఆర్ గా డెలివరీ చేస్తున్నారని, వీరికి పౌరసరఫరాల సంస్థ అధికారులు సహకరిస్తున్నారు అనేది మరోసారి బయట పడింది. కొద్ది రోజుల క్రితం వరంగల్ జిల్లాలో సివిల్ సప్లై స్పెషల్ టీం, టాస్క్ ఫోర్స్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో సీఎంఆర్ నిల్వల్లో పీడీఎస్ రైస్ ఉందని తేలినట్లు సమాచారం. నర్సంపేటలో పౌరసరఫరాల సంస్థ నిర్వహిస్తున్న గోడౌన్ లో ఈ అక్రమ భాగోతం వెలుగులోకి వచ్చింది. పీడీఎస్ రైస్ ను సీఎంఆర్ గా డెలివరీ చేసిన రైస్ మిల్లు యజమాని ఎవరు అనేది కూడా తనిఖీ జరిపిన అధికారులు గుర్తించినట్లు తెలిసింది. ఈ మేరకు ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సీఎంఆర్ కోసం ప్రభుత్వం తమకు కేటాయిస్తున్న ధాన్యాన్ని రైస్ మిల్లర్లు మిల్లింగ్ చేసి పౌరసరఫరాల సంస్థకు సీఎంఆర్ గా డెలివరీ చేయాల్సి ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి ధాన్యం పొందిన రైస్ మిల్లర్లు జిల్లాలో పౌరసరఫరాల సంస్థ నిర్వహిస్తున్న గోదాముల్లో సీఎంఆర్ డెలివరీ చేస్తున్నారు.

### - పీడీఎస్ రైస్ సీఎంఆర్ గా

తమకందిన ఫిర్యాదులతో హైదరాబాద్ నుంచి కొద్ది రోజుల క్రితం వరంగల్ జిల్లాకు వచ్చిన సివిల్ సప్లై ప్రత్యేక బృందం, టాస్క్ ఫోర్స్ అధికారులు కలిసి జిల్లాలో పౌరసరఫరాల సంస్థ నిర్వహిస్తున్న వివిధ గోదాముల్లో తనిఖీలు జరిపారు. ఈ క్రమంలో నర్సంపేటలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పౌరసరఫరాల సంస్థ నిర్వహిస్తున్న బఫర్ గోదాములో రైస్ మిల్లర్లు డెలివరీ చేసిన సీఎంఆర్ నిలువల్లో పీడీఎస్ రైస్ కలిసి ఉందని తనిఖీల్లో వెల్లడైనట్లు సమాచారం. ఆయా రైస్ మిల్లర్ డెలివరీ చేసిన సీఎంఆర్ ను వేరువేరుగా నిలువ చేయడం వల్ల పీడీఎస్ రైస్ ను సీఎంఆర్ గా డెలివరీ చేసిన రైస్ మిల్లర్ ఎవరనేది గుర్తించడంలో కొంత ఇబ్బంది ఎదురైనా, ఒకచోట ఉన్న సీఎంఆర్ నిల్వల్లో వెలుగు చూసిన పీడీఎస్ రైస్ ను డెలివరీ చేసింది మాత్రం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని తిరుమల ట్రేడర్స్ రైస్ మిల్లు యజమానిగా అధికారులు గుర్తించినట్లు తెలిసింది. అయితే రైస్ మిల్లర్లు డెలివరీ చేసే సీఎంఆర్ ను గోడౌన్ వద్ద టెక్నికల్ అసిస్టెంట్ (టీఏ) పరీక్షలు జరిపి పాసింగ్ చేయాల్సి ఉంది. కానీ టీఏలు టెస్టులు చేయకుండానే కొందరు రైస్ మిల్లర్లతో కుమ్మక్కై సీఎంఆర్ ను పౌరసరఫరాల సంస్థ గోదాముల వద్ద డెలివరీ పాసింగ్ చేస్తున్నారనే ఆరోపణలకు ఈ ఘటన బలం చేకూర్చింది. ఈ అంశంపై ఇటీవల 'అక్షరదర్బార్'లో వరుస కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. జిల్లాలో జరిగిన ఇలాంటి అక్రమాలకు జిల్లాలోని పౌరసరఫరాల సంస్థకు చెందిన ఓ కీలక అధికారి సహకారం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ప్రధానంగా తనిఖీల్లో వెలుగులోకి వచ్చిన అక్రమాలతో సివిల్ సప్లై అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే బాధ్యులపై ఎలాంటి చర్యలు ఉండబోతాయనే ఉత్కంఠ చోటుచేసుకుంది.

# ఘనంగా సేవాలాల్ జయంతి

అక్షర దర్బార్,శాయంపేట : సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాన్ని కాకతీయ యూనివర్సిటీలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భానుతు దేవేందర్ నాయక్ చిత్రపటానికి జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, బందేల తిరుపతి, డాక్టర్ వెంకట్, భానోత్ కిరణ్, ప్రశాంత్ పాల్గొనడం జరిగింది.



జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు



# సిద్ధార్థలో ఘనంగా సెల్ఫ్ గవర్నమెంట్

అక్షర దర్బార్,చెన్నారావుపేట: మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు ఈ కార్యక్రమంలో. డీఈఓ గా సహస్ర ,ఎంఈఓగా త్రైత శ్రీ. పాఠశాల చైర్మన్గా జస్వంత్. హెచ్ఎంగా తరుణ్ కుమార్. వైస్ ప్రిన్సిపల్ గా కరుణ శ్రీ. ఎంపీడీవో గా ప్రసన్న,ఎంపిఓ భరత్, డాక్టర్లుగా తిరుమల, వినోద్ కుమార్. పీఈటీలుగా అమృత వర్షిని ,ప్రియాంక, హిమబిందులు వ్యవహరించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి చదివిన విద్యార్థి ఉన్నత స్థానంలో ఉంటారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం అండెం కర్ణాకర్ రెడ్డి , మేడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 310 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టివేత

- హసన్‌పర్తి మండలంలో టాస్క్‌ఫోర్స్ దాడులు
- నిందితుడు అరెస్ట్
- లారీ, రెండు బైక్‌లు, 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం

అక్షరదర్బార్, హసన్‌పర్తి: మండలం నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న 310 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్, హసన్‌పర్తి పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. హుజురాబాద్ మండలం బోర్నపల్లి గ్రామానికి చెందిన నిందితుడు కేశబోయిన మొగిలిని అరెస్ట్ చేశారు. బియ్యం తరలించేందుకు ఉపయోగించిన లారీ, రెండు బైక్‌లు, 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తులను తదుపరి చర్యల నిమిత్తం హసన్‌పర్తి పోలీసులకు అప్పగించామని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూధన్ వెల్లడించారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్ ఎస్ రాజు, ఆర్ఎస్సై భాను ప్రకాష్ పాల్గొన్నారు.






# న్యూ విజన్ లో ఘనంగా స్వయం పరిపాలన

దుగ్గొండి అక్షర దర్బార్ : దుగ్గొండి మండలం గిర్నిబావిలోని న్యూ విజన్ హైస్కూల్లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు శనివారం పాఠశాలలో నిర్వహించిన స్వయంప్రభాతం దినోత్సవం లో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించి పలువురినిఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా మణికంఠ , మండల విద్యాశాఖ అధికారిగా ముప్పు నవీన్, కరస్పాండెంట్ గా నల్ల సాకేత్, ప్రిన్సిపాల్ గా సింధులు వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు, విద్యార్థులు డీఈవో, ఎంఈవోలుగా పాఠశాలలకు రావడం సమస్యలను గురించి ప్రిన్సిపాల్ ను ప్రశ్నించడం,రికార్డు తనిఖీ చేయడం, ప్రోగ్రెస్ రికార్డు లని పరిశీలించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పోరెడ్డి నరసింహారెడ్డి, ప్రిన్సిపాల్ ఎరుకల మహిపాల్ రెడ్డి, డైరెక్టర్ రాజు, శ్రీశైలం, సాంబయ్య, రాజు,వేణుగోపాల్, నాగరాజు, రంజిత్ పాల్గొన్నారు.

# ఇసుక క్వారీల్లో అటెన్షన్!

- వరుస తనిఖీలతో కాంట్రాక్టర్ల బెంబేలు
- ఇసుక అక్రమ రవాణాకు చెక్
- అక్రమాలపై సర్కారు స్పెషల్ ఫోకస్
- టీజీఎండీసీ పీవో పై బదిలీ వేటు
- ఫలిస్తున్న 'అక్షరదర్బార్' కథనాలు



పోలీసుల పహారాలో ఇసుక లోడింగ్

అక్షర దర్బార్,కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల్లో అటెన్షన్ సిచ్యువేషన్ నెలకొన్నది. ఇసుక అక్రమాలకు పాల్పడుతున్న తీరు పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవ హరిస్తున్నది.ప్రభుత్వ ఖజానాను గండికొట్టే ఎలాంటి వ్యక్తులైన సరే సహించేది లేదంటూ ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నది. ఈనేపథ్యంలోనే ప్రభుత్వం సంబంధిత అధికారులను పరుగులు పెట్టిస్తూ మరీ ఇసుక క్వారీల్లో వరుస తనిఖీలు చేపట్టిస్తుండగా కాంట్రాక్టర్లు బెంబేలెత్తు న్నట్లుగా తెలుస్తోంది.దీంతో చేసేదేలేం లేక సదరు కాంట్రాక్టర్లు బకెట్ల దందాకు ఫుల్ స్టాప్ పెట్టి పాసింగ్ తోనే ఇసుకను లోడ్ చేస్తున్నట్లుగా సమాచారం. కాగా లోడింగ్ ఛార్జీల పేరుతో నడుస్తున్న అక్రమ వసూళ్ల దందా మాత్రం అఫీషియల్ గానే కొనసాగుతుండడం గమనార్హం.

## - అక్రమాలపై సర్కారు స్పెషల్ ఫోకస్

రాష్ట్రంలో గత కొద్ది నెలలుగా నడుస్తున్న ఇసుక అక్రమ రవాణాపై సర్కారు స్పెషల్ ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా మహదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల్లో సంబంధిత అధికారులతో వరుస తనిఖీలు చేయిస్తూ ముందుకుసాగుతుంది.స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇసుక అక్రమ రవాణాపై సంబంధిత రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి కఠినమైన నిర్ణయాలు తీసుకో వాలని ఆదేశించిన నేపథ్యంలో స్పందిస్తున్న అధికార యంత్రాంగం ఇసుక క్వారీల్లో నిబంధనలు కఠినతరం చేస్తూ ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేస్తున్నారు.మహదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల్లో మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్,టీజీ ఎండీసీ ఎండీ సుశీల్ కుమార్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మలు పర్యటించి తనిఖీలు చేపట్టడంతో అలెర్ట్ అయినా సంబంధిత అధికారులు క్వారీలపై ఎప్పటిక ప్పుడూ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ అక్రమాలను అడ్డుకట్ట వేస్తున్నారు. అలాగే ఆయా క్వారీల్లోని లోడింగ్ పాయింట్ల వద్ద పోలిస్ ,రెవెన్యూ సిబ్బందిని నియమించి ఓవర్ లోడ్ ను నియంత్రణలోకి తీసుకువచ్చారు.శుక్ర వారం క్వారీల్లో ఇంటెలిజెన్ ఎస్పీ భాస్కర్ తనిఖీలు చేపట్టి సంబంధిత వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి ఇసుక క్వారీల్లోని వాస్తవ పరిస్థితులపై ప్రభుత్వానికి నివేదిక పంపించిన ట్లుగా సమాచారం.

## - టీజీఎండీసీ పీవోపై బదిలీ వేటు ..?

జయశంకర్ భూపాలపల్లి టీజీఎండీసీ జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీవో) శ్రీరాములుపై బదిలీ వేటు పడినట్లు సమాచారం. మహదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల్లో అక్రమాలు జరుగుతున్న తీరు ప్రభుత్వం దృష్టికి రావడం సదరు అధికారిపై సైతం అక్రమ ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం బదిలీ నిర్ణయం తీసుకున్న ట్లుగా తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా క్వారీల్లో ఎక్స్ ట్రా బకెట్ల దందా,ఓవర్ లోడ్,లోడింగ్ ఛార్జీల వసూళ్లు యథేచ్ఛగా నడవగా సదరు అధికారి తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.ఈ క్రమంలో స్పందించిన అధికార యంత్రాంగం బదిలీ చేస్తూ మరో పీవో స్థాయి అధికారిని నియమించినట్లుగా తెలుస్తోంది.

## - నూతన పీవోగా పన్నాల రంగారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీజీఎండీసీ పీవో గా పన్నాల రంగారెడ్డి ని నియమించినట్లుగా సమాచారం.




అక్షర దర్బార్ పత్రికలో ప్రచురితమైన కథనాలు

నల్గొండ– రంగారెడ్డి జిల్లాల టీజీఎండీసీ పీవోగా విధులు నిర్వర్తించిన రంగారెడ్డి మహదేవపూర్ మండల పీవోగా రానున్నారు.నేడో రేపో మహదేవపూర్ పీవోగా రంగారెడ్డి పూర్తి స్థాయి బాధ్యతలు స్వీకరించనున్నట్లుగా తెలుస్తోంది. మైనింగ్ శాఖలో అపూర్వ అనుభవమున్న ఆఫీసర్ గా రంగారెడ్డికి మంచి పేరు ఉన్నట్లుగా వినిపి స్తోంది.అక్రమాలను నిలువరించడంలోనూ ఈయన కంటూ ప్రత్యేక స్థానమంటూ ఉండగా ఆ నేపథ్యంలోనే ప్రభుత్వం మహదేవపూర్ మండలంలోని పీవోగా నియ మించినట్లుగా తెలుస్తోంది.దీంతో మహదేవపూర్ మండలంలో ఇసుక క్వారీల్లో చోటుచేసుకున్న ఇసుక అక్రమ రవాణాపై తన మార్క్ చర్యలు ఉండనున్నాయనే చర్చ జరుగుతుంది.

## - ఫలిస్తున్న 'అక్షరదర్బార్' కథనాలు..

అలాగే ఇసుక క్వారీల్లో జరుగుతున్న అవినీతి అక్రమాల బాగోతంపై అక్షర దర్బార్ ప్రచురించిన వరుస కథనాలు ఫలిస్తున్నాయి.కోరలు చాస్తున్న స్యాండ్ మాఫియా, ఆఫీషియల్ స్యాండ్ మాఫుయా, ఇక్కడంతా ఓపెన్ సీక్రెట్, కాంట్రాక్టర్లు చెప్పిందే వేదం, ఓ వైపు తనఖీలు మరో వైపు అక్రమ వసూళ్లు, అలా వెళ్లారు ఇలా స్టార్ట్ చేశారు, ఆ క్వారీల్లో అంతా ఓపెన్ సీక్రెట్, మీకింతా.. మాకింతా అనే సంచలానాత్మక వరుస కథనాలు అక్షర దర్బార్ ప్రచురించిన విషయం విధితమే.ఈ క్రమంలో కథనాలను సీరియస్ గా తీసుకుంటున్న సంబంధిత ఉన్నతాధికారులు ఆ దిశగా చర్యలు చేపడుతూ ఎప్పటికప్పుడూ ఆరా తీస్తున్నారు. ఆ వెంటనే చర్యలను తీవ్రతరం చేస్తూ ముందుకు సాగుతుండగా అక్షర్ దర్బార్ అక్రమాలపై సాగిస్తున్న అక్షర పోరాటాన్ని స్థానికులు అభినందిస్తున్నారు.

# ఖబర్దార్ ఎర్రబెల్లి..

- తల్లిలాంటి పార్టీకి ద్రోహం చేసిన చరిత్ర నీది..
- మోసం, కుట్రలు, ప్రలోభాల్లో దిట్ట నువ్వు..
- కాంగ్రెస్ జోలికి వస్తే మూల్యం తప్పదు
- టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్




అక్షరదర్బార్, హైదరాబాద్: ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలి పోతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వ్యాఖ్యానించడం ఆయన అవివేకానికి నిదర్శమని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ తెలిపారు, ప్రజాస్వా మ్యయుతంగా పూర్తి మెజారిటీ ఎమ్మెల్యేలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోల్పోతుందని దయాకర్ రావు మాట్లాడడం ఆయన అధికార దాహానికి నిదర్శన్నారు. ఆదరించి అందలం ఎక్కించిన తల్లిలాంటి టీడీపీని మోసంచేసి తమ బంధువులైన బీఆర్ఎస్ పార్టీ లో ఎమ్మెల్యే లను విలీనం చేసింది వాస్తవం కాదా అన్నారు. ఆయన కద లికలపై అనుమానం ఉందని, సమగ్ర విచారణ జరపాలని కోరుతూ డీజీపీని కలిసి ఫిర్యాదు చేశామన్నారు.



# మహేందర్ ఔదార్యం

## మిత్రులతో కలిసి 'అల్షవ్' కుటుంబానికి చేయూత

అక్షర దర్బార్,తొర్రూరు : మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు అల్షవ్ (నరేష్) వలస కూలీ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల అనారో గ్యంతో చనిపోయాడు. వీరి కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న గుండేటి మహేందర్ వాట్సాప్ ద్వారా తన స్నేహితులకు తెలుపగా, స్నేహితులు చేసిన రూ.28వేలు ఇద్దరి కుమార్తెల పేరు మీద పోస్ట్ ఆఫీసులో సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా పిక్స్ డ్ డిపాజిట్ చేశారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామనికి చెందిన తాళ్లపల్లి లావణ్య రవీందర్ ల కూతురు వినీల –నితిన్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరు లను ఆశీర్వదించిన రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. వారితోపాటు స్వామి, శ్రీధర్ రెడ్డి, చంద్రారెడ్డి, రమేష్, రాజేష్, నాగుర్ల యువసేన నాయకులు ప్రభు, బాధర గాని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# 13 కిలోల గంజాయి పట్టివేత



గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

అక్షరదర్బార్, నర్సంపేట: నర్సంపేట, చెన్నారావు పేట మండల కేంద్రాల్లో 13 కిలోల గంజాయి పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు ఎండీ ఆసద్, మోహిత్ కుమార్, అమిత్ కుమార్ వ్యసనాలకు అలవాటు పడి ఖర్చుల కోసం గంజాయి విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒడిషా వెళ్లి అక్కడ కేజీ రూ. 6000 చొప్పున 9 కేజీల గంజాయి కొనుగోలు చేశారు. అక్కడి నుంచి రైలులో శుక్రవారం మహబూబాబాద్ రైల్వే స్టేషన్ చేరుకుని ప్రైవేట్ వాహనంలో ఖానాపూర్ మండలంలో ప్రవేశించారు. ఖానాపూర్ ఎస్సై రఘుపతి సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పట్టుబడ్డారు. వీరి నుండి 9 కిలోల గంజాయితో పాటు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు.

## చెన్నారావుపేట మండలంలో..

మహబూబాబాద్ నుండి వరంగల్‌కు అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను శుక్రవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. బండి శ్రవణ్ కుమార్, రాకేష్ తమ ద్విచక్ర వాహనంపై రెండు బ్యాగులతో నాలుగు కేజీల గంజాయిని మహబూబాబాద్ నుండి వరంగల్‌కు తరలిస్తుండగా లింగగిరి క్రాస్ రోడ్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. శ్రవణ్ కుమార్, రాజేష్ అరెస్ట్ చేసినట్లు సమాచారం.



# సింగరేణి ఆసుపత్రిలో సీఎండీ ఆకస్మిక తనిఖీ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి లోని సింగరేణి ఏరియా ఆసుపత్రిని శుక్రవారం రాత్రి సింగరేణి సిఎండి ఎన్. బలరాం ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులతో మా ట్లా డారు. ఆస్పత్రికి వచ్చే కార్మిక,కార్మిక కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915